క్లుప్తంగా

ప్రభుత్వ విప్‌ను కలిసిన కురుమ సంఘం నాయకులు



బచ్చన్నపేట: ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్యను మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు హైదరాబాద్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఎల్లయ్య, రాజయ్య, రాములు, కనుకయ్య, పర్శరాములు, పెద్ద మనిషి కనుకయ్య, నర్సింహ, రాజు, సారయ్య పాల్గొన్నారు.

ఏసీపీని కలిసిన ప్రశాంత్‌రెడ్డి



జనగామ: స్థానిక ఏసీపీ దామోదర్‌రెడ్డిని డీసీసీ అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు ప్రశాంత్‌రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట నాయకులు మేడ శ్రీనివాస్, నాయకులు గంగం నర్సింహారెడ్డి, లింగాల నర్సిరెడ్డి, బాల్‌రెడ్డి, దాసరి శేఖర్, బక్క శ్రీనివాస్, గాజే అనిల్, గొలుసుల దుర్గేష్, క్రాంతి, మురళి, సంజీవరెడ్డి ఉన్నారు.

లక్ష్మికి రాష్ట్ర స్థాయి మహిళా శక్తి అవార్డు



చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ కవయిత్రిగా పేరుగాంచిన బత్తిని (మూల)లక్ష్మి రాష్ట్ర స్థాయి మహిళా శక్తి–2024 అవార్డును అందుకున్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, తెలంగాణ తెలుగు ఫోరం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, కవయిత్రిగా అవార్డును సంస్థ సభ్యులు ఆమెకు అందజేశారు.

సత్కారం



జనగామ: జనగామ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ శ్రీసాయి చార్టర్ సెక్రెటరీ లింగాల నర్సిరెడ్డిని సోమవారం క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తీగల సిద్దిమల్లయ్య, జిల్లెళ్ల సిద్దారెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, గునుకుల రవీందర్‌రెడ్డి, డాక్టర్ భూక్యా రఘు, సాదం జంపన్న, గాజుల రవీందర్, సభ్యులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.52,336



నర్మెట: మండల కేంద్రంలోని కాశీవిశ్వనాథుడి దేవాలయ హుండీ ఆదాయం రూ. 52,336లు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం హుండీ లెక్కించగా రూ. 52,336లు రాగా అందులో రూ.15,916లు ఖర్చులు పోనూ రూ.35,420 మిగిలినాయని అన్నారు. ఇట్టి డబ్బులను బ్యాంకులో జమ చేసి ఆలయ అభివృద్ధికి వినియోగిస్తామన్నారు. నర్సింహారెడ్డి, అంజయ్య, బాలయ్య, శేఖర్, మురళి, రంగరాజు రమణారావు, అంజనేయులు ఉన్నారు.

న్యాయం చేయండి



లింగాల ఘణపురం: మండల కేంద్రంలోని సర్వే నంబర్ 425/ఏలోని 2–08 భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని కబ్జాలో ఉన్న తమకు రికార్డు లేకుండా అన్యాయం చేసిన వారి నుంచి తమకు న్యాయం చేయాలని కేమిడి వీరమ్మ, ఆమె మనుమలు కేమిడి శ్రీనివాసు, ప్రభాకర్, విజయ్ సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. కేమిడి వీరమ్మ భర్త వీరయ్య పేరుతో 2023 డిసెంబర్ వరకు ధరణిలో సర్వే నంబర్ 425/ఏలో 2.08 గుంటలు నాట్ సైన్డ్ అని ఉండగా కేమిడి వీరమ్మ భర్త వీరమల్లయ్య పేరుతో సైన్డ్‌లోనికి తీసుకొచ్చి కేమిడి భిక్షపతికి రిజిస్ట్రేషన్ చేశారని, అతనికి ఆ సర్వే నంబర్‌లో భూమిలేదని, ఎన్నో ఏళ్ల క్రితం కొనుగోలు చేసి కబ్జాలో ఉన్న తమకు రికార్డు లేకుండా చేశారని, తమకు న్యాయం చేయాలని తహసీల్దార్‌కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ విషయంపై తహసీల్దార్ వినయలతను వివరణ కోరగా ఫిర్యాదు చేశారని, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పరిశీలించి న్యాయం జరిగే విధంగా చర్య తీసుకుంటామని చెప్పారు.

హామీలు నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం



రఘునాథపల్లి: సీసీ రోడు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి



జఫర్‌గఢ్: అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ సుదర్శన్



పాలకుర్తి టౌన్: హైమాస్ట్ లైట్లు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



స్టేషన్‌ఘన్‌పూర్: పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి

రఘునాథపల్లి: ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఫతేషాపూర్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర సహకారంతో స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులను ఆయన పార్టీ నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీష్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోబోతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గొట్టం భాస్కర్‌రెడ్డి, యామంకి శ్రీనివాస్, ఎండీ షబ్బీర్‌మియా, గాజులపాటి నేతాజీ, గంగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఎంపీపీ రడపాక సుదర్శన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీడీఎఫ్ నిధులు రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో పాటు రూ. 3 లక్షల 50 వేలతో మినీ వాటర్ ట్యాంక్, సైడ్ కాల్వల నిర్మాణ పనులతో పాటు హైమాస్ట్ లైట్లను ప్రారంభించామన్నారు. తమ్మడపల్లి (ఐ) గ్రామాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మాజీ సర్పంచ్ అనిత సుధాకర్‌బాబు, మాజీ ఉప సర్పంచ్ రవీందర్‌రెడ్డి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

పాలకుర్తి టౌన్: పాలకుర్తి మండలం పెద్దతండా (బి) గ్రామంలో సోమవారం హైమాస్ట్ లైట్లను సోమవారం ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి మదార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 2 లక్షల వ్యయంతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశామన్నారు. ఎంపీటీసీ చత్రునాయక్, మాజీ సర్పంచ్ మోజి బాలు నాయక్, శ్రీకాంత్, మహేందర్, నరేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలి

స్టేషన్‌ఘన్‌పూర్: అభివృద్ధి పనుల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలని స్టేషన్‌ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలో ఈద్గాకు ప్రహరీ నిర్మాణానికి పంచాయతీరాజ్ నుంచి రూ.10లక్షలు నిధులు మంజూరు కాగా పనులను ప్రారంభించారు. మధుసూదన్‌రెడ్డి, రాములు, మోసిన్‌అలీ, శ్రీను, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

పెంబర్తి వీఎస్‌పీఎస్ అధ్యక్షుడిగా మల్లికార్జునాచారి



జనగామ: జనగామ మండలం పెంబర్తి విశ్వకర్మ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా కాలూరి మల్లికార్జునాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రతినిధి జనార్ధనాచారి మాట్లాడుతూ గత ఆరేళ్లుగా మల్లికార్జునాచారి సేవలను గుర్తించి అధ్యక్షుడిగా ఎన్నుకున్నామన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యదర్శి రాగి బాలచారి, కూర బుచ్చయ్య, రంగు లక్ష్మణ్, నర్సింహాచారి, కాలూరి ఆంజనేయచారి, వీరన్న, మహేశ్వరాచారి, శ్రీను, వేణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా యాదగిరి



తరిగొప్పుల: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మండలంలోని పోతారం గ్రామానికి చెందిన వగలబోయిన యాదగిరి నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదివారం నియామకపత్రాన్ని యాదగిరికి అందజేశారు. కాగా, పార్టీ శ్రేణులు సోమవారం నూతన అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంగి శివకుమార్, దామెర లూకా, మహ్మద్ యాకూబ్, ఏడెల్లి శ్రావణ్, అరుణ్‌రెడ్డి, కత్తుల సాయిరెడ్డి, మంద చంద్రయ్య, తాళ్లపల్లి రాజు, ఇంద్రారెడ్డి, గోరంతల వీరన్న, పలుచాని రమేష్, అంకం సతయ్య, సుధాకర్, నవీన్, పాషా, జోసఫ్, ముడికె కుమార్, తలకొక్కుల రవి, మహేందర్, కిరణ్ పాల్గొన్నారు.

సచివాలయం ఎదుట ధర్నా చేస్తాం

● మాజీ మంత్రి దయాకర్‌రావు

దేవరుప్పుల: అన్నదాతల సమస్యలపై కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యవైఖరి వీడకుంటే అవసరమైతే సచివాలయం ఎదుట ధర్నా చేపట్టడం అనివార్యమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ధారావత్ తండా, ధర్మగడ్డ తండా, సీతారాంపురం, ధర్మాపురం రెవెన్యూ ప్రాంతాల్లో సాగునీరు లేక ఎండిపోయిన రైతుల పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడారు. పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ముందస్తు చర్యలు తీసుకోవడంలో వైఫల్యం పొందారన్నారు. సుందర్‌రామిరెడ్డి, దయాకర్, రవి, మల్లేషమ్, హన్మంతు పాల్గొన్నారు.

పరామర్శ

కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఎల్లబోయిన మల్లమ్మ మృతి చెందింది కాగా, ఆమె మృతదేహానికి దయాకర్‌రావు పూలమాల నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



దేవరుప్పుల: రైతులతో మాట్లాడుతున్న ఎర్రబెల్లి

ఎండిన పొలాల సందర్శన

పాలకుర్తి: మైలారం, మల్లంపల్లి గ్రామాల్లో ఎండిపోయిన పంటలను దయాకర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి మదార్, నవీన్, శ్రీనివాస్ అశోక్‌రెడ్డి, ఉన్నారు.

సాగునీటి సరఫరాకు చర్యలు

దేవరుప్పుల : నియోజకవర్గంలో వరిపంటల పరిరక్షణకు గోదావరి సాగు జలాలు సరఫరాకు సత్వర చర్యలు చేపట్టామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం సాగునీటి ఎద్దడి నివారణ కోసం హైదరాబాద్‌లో ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లగా సత్వర చర్యలకు అధికారులకు ఆదేశించారన్నాని తెలిపారు. ఈ విషయమై ఆమె ఫోన్‌లో మాట్లాడుతూ ఎండల తీవ్రతతో భూగర్భజలాలు అడుగంటిన క్రమంలో నెల కిందటనే దేవరుప్పుల, పాలకుర్తి మండలాల పరిధి కొన్ని ప్రాంతాలకు సాగునీరు వచ్చేలా ఇప్పటికే చర్యలు చేపట్టామన్నారు.

ఆయా మండలాల్లో మిగితా ప్రాంతాలకు సాగునీటి అత్యవసర ఆవశ్యకతపై మంత్రికి వివరించగా సానుకూలంగా స్పందించి సత్వర చర్యల కోసం సంబంధిత అధికారులను ఆదేశించారన్నారు. రైతులకు రెండు, మూడు రోజుల్లో సాగునీరు అందించి పంటల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు.

‘ఎస్‌బీఐ చైర్మన్‌ను అరెస్ట్ చేయాలి’

రఘునాథపల్లి: సుప్రీం కోర్టు ఆదేశాలను దిక్కరించిన ఎస్‌బీఐ చైర్మన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ బాండ్ల వివరాలను బహిర్గతం చేయకుండా ప్రధాని మోదీ ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తున్న చైర్మన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని, లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, మైలారం వెంకటేశ్వర్లు, పొదల లవకుమార్, అరూరి లక్ష్మయ్య, శంకరయ్య, మల్లయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.

బాండ్ల వివరాలు తక్షణం వివరించాలి

జనగామ రూరల్: ఎన్నికల బాండ్ల వివరాలు వెంటనే తెలియజేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అన్నారు. కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం పట్టణంలోని ఎస్బీఐ వద్ద సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఏఏ అమలును స్వాగతిస్తూ సంబురాలు

జనగామ: కేంద్ర ప్రభుత్వం సీఏఏను అమలు చేస్తూ తీసుకున్న గొప్ప నిర్ణయాన్ని స్వాగతిస్తూ హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు చుంచు శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రం గుండ్లగడ్డ ఉమామహేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో సంబురాలు నిర్వహించారు. ఈ మేరకు ఆయన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



సంబురాల్లో సమితి సభ్యులు

రాజు, వినయ్, విఘ్నేష్ పటేల్, అరుణ్, అనుప్రసాద్, కార్తీక్ పాల్గొన్నారు.

పాస్టర్ల మండల కమిటీ ఎన్నిక



స్టేషన్‌ఘన్‌పూర్: పాస్టర్ల ఫెలోషిప్ ఘన్‌పూర్ మండల నూతన కార్యవర్గాన్ని మండలంలోని శివునిపల్లి సువార్త బాప్టిస్టు చర్చిలో మాజీ అధ్యక్షుడు కేసీ జాన్ బన్నీ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షుడిగా కందుకూరి దేవవరం, కార్యదర్శిగా టి.ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బి.సహోదర్, ఎస్.టిక్నా, సహాయ కార్యదర్శి కనకం జాన్, కోశాధికారి ఫిలిప్స్, సహాయ కోశాధికారిగా కె.చార్లెస్, కార్యవర్గ సభ్యులుగా కేఎస్ డానియల్, డి.ప్రభురాజ్, జి.సేవక్, కె.రవీందర్, వి.శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దేవవరం మాట్లాడుతూ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని, సహకరించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాస్టర్ల సమస్యల పరిష్కారాని శాయశక్తులా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు వి.యాకుబ్, ఎం.బాలస్వామి, సీహెచ్.తిమోతి, ఈ.కుమార్, అబ్రహాంబాబు, రత్నం, టి.కోర్నెల్ తదితరులు పాల్గొన్నారు.

వానకొండయ్య జాతర కమిటీ..



దేవరుప్పుల: మండలంలోని కడవెండి రెవెన్యూ పరిధి వానకొండయ్య గుట్టపై నిర్వహించే లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని జాతర ఉత్సవ నిర్వహణ కమిటీని ఎన్నుకున్నట్లు కమిటీ చైర్మన్, అర్చకుడు సంపత్ కుమారచార్యులు తెలిపారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా పెద్ది రమేష్, ఉపాధ్యక్షుడిగా గంగరబోయిన మల్లయ్య, కార్యదర్శిగా భాషిపాక యాదగిరి, డైరెక్టర్లుగా గుమ్మడవెల్లి యాదగిరి, దరగాని శ్రీనివాస్, మైనాల రమేష్, పోతరబోయిన వెంకన్న, జీడీ ఎల్లయ్య, సుడిగెల కొమురయ్య, ఎండీ యకుపాష, జెరిపోతుల కిష్టయ్య, మూడ వీరన్న, బానోత్ శ్రీనులు ఎన్నికయ్యారు.

13 వార్డులో మహిళలకు ఆటల పోటీలు



కేక్ కట్ చేస్తున్న మహిళలు

జనగామ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిని హరీశ్ సహకారంతో 13వ వార్డులో కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళరాజు ఆధ్వర్యంలో మహిళలకు కబడ్డీ, ముగ్గులు, మ్యూజికల్ చైర్, స్పూన్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలను శాలువాలతో సత్కరించి, విజేతలకు బహుమతులును ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆర్‌పీ బొట్ల సుమలత, ఎండీ యాస్మిన్, అంగన్‌వాడీ టీచర్ రేణుక, ఆశా వర్కర్ సునిత, సుజాత, కోఆప్షన్ సభ్యురాలు రాహేలా పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి



విద్యార్థులతో ఉద్యోగులు

జఫర్‌గఢ్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఇన్ఫోసిస్ సంస్థ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు రాపాక స్వాతి రాజ్, అమృత, సచిన్, శ్రీవత్సవ్ కోరారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోనే కస్తూర్బా పాఠశాలలో పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బాలికలు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు బ్యాగ్‌లతో పాటు దుస్తులు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ సిహెచ్ స్వప్న, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

విద్యార్థులు నూతన ఆవిష్కరణకర్తలుగా ఎదగాలి

పాలకుర్తి: విద్యార్థులు నూతన ఆవిష్కరణకర్తలుగా ఎదగాలని మండల నోడల్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో అటల్ సైన్స్ ఫెస్ట్ హెచ్‌ఎం పాయం శోభారాణి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఎగ్జిబిట్లను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, నర్సింహమూర్తి, మాలతి జయశ్రీ, నాగయ్య, బలరాం, ఉప్పలయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

సంక్షిప్త సమాచారం

సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన హోమం

పాలకుర్తి టౌన్: మండలంలోని ఈరవెన్ను గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా సోమవారం హోమం నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాగు పరిశీలన

చిల్పూరు: రాజవరం గ్రామ సమీపంలోని వాగునుంచి పొక్లెయినర్‌తో ఇసుకను తరలిస్తున్నారనే సమాచారంతో ఆర్ఐ కల్వల శ్రీనివాస్, కానిస్టేబుల్ వీరన్న సోమవారం వాగును పరిశీలించారు. గ్రామానికి చెందిన ఈర్ల నాగరాజు, ఇల్లందుల వెంకటస్వామి, ఎడ్ల యాకయ్యలు వాగు నుంచి తీగలతండాకు చెందిన మహేందర్ ఇసుకను తరలిస్తున్నాడని తహసీల్దార్ సరస్వతి, ఎస్సై ముత్యం రాజేందర్‌లకు సమాచారం అందించారు. వారి ఆదేశాల మేరకు ఆర్ఐ, కానిస్టేబుల్ వాగును పరిశీలించారు. అయితే వర్షాకాలంలో నీటి ఉధృతికి వాగులో చెత్త, చెట్టుకొమ్మలు నిలిచి ప్రస్తుతం ఎండిపోగా మళ్లీ వర్షాలు కురిస్తే నీరు సక్రమంగా వెళ్లకుంటే రైతుల పొలాల్లోకి చేరుతుందని, వారి విజ్ఞప్తి మేరకు చెత్తను తొలగించేందుకు సొంత ఇంటి నిర్మాణానికి ఇసుక తీసుకెళ్లినట్లు మహేందర్ వివరణ ఇచ్చారు. అక్రమంగా తరలించడానికి కాదన్నారు. తనకు ఎవరినుంచి ఫిర్యాదు అందలేదని, అనుమతులు లేకుండా ఇసుకను తరలించొద్దని ఎస్సై తెలిపారు.

విద్యుత్ సౌకర్యం కల్పించండి

లింగాలఘణపురం: క్లైం డబుల్ బెడ్రూం ఇళ్లలో నివాసం ఉంటున్న వారికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా పట్టా సర్టిఫికెట్లు జారీ చేయాలని సీపీఎం మండల బాధ్యుడు దేవదానం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

పీఆర్సీ కమిషన్ చైర్మన్‌కు వినతి

దేవరుప్పుల: నిర్దేశిత వేతనంతోపాటు ఆదనపు హెచ్‌ఆర్ఏ, రిస్క్ అలవెన్సు వంటి అమలు కోసం పీఆర్సీ కమిషనర్ స్టేట్ చైర్మన్ శివశంకర్‌కు ఎంపీహెచ్‌డబ్ల్యూఏ ఫీమేల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షురాలు రొక్కం దేవికా, తాటికాయ దేవేంద్ర సోమవారం హైదరాబాద్‌లో వినతి పత్రం అందజేశారు.

పరామర్శ

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన రజక వృత్తిదారుల సంఘం నాయకుడు మరికుక్కల వెంకటయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారపు వెంకటేశ్వర్లు సంఘం నాయకులతో కలిసి రఘునాథపల్లికి చేరుకొని మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

పాత అంచనాలతోనే రోడ్డు నిర్మించాలి

చిల్పూరు: పాత అంచనాలతోనే 3వ వార్డులో సీసీ రోడ్డు నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్ చేశారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో సోమవారం 3వ వార్డులో నిలిచిపోయిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వార్డు ప్రజలతో కలిసి పరిశీలించి మాట్లాడారు.

పార్టీ బలోపేతానికి కృషి



బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ నూకల బాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బాల్‌రెడ్డి మండల ఇన్‌చార్జ్‌గా నియమితులైన సందర్భంగా పలువురు నాయకులు శాలువాలతో సన్మానించి స్వీట్ తినిపించారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

కొడకండ్ల: మండలంలోని హక్యాతండ ప్రాథమిక పాఠశాలకు ప్రవాస భారతీయులైన చెన్న కిషన్‌రెడ్డి–మానస దంపతులు తమ కుమారుడు రైన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రూ.6 వేల విలువ చేసే బీరువాను బహూకరించారు. హెచ్‌ఎం రజిత, ఉపాధ్యాయురాలు శ్రీవణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్మానం



చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన పోలేపల్లి ప్రేమలత ముల్కనూరు డెయిరీకి పాలు పోయడంలో రెండో స్థానం నిలిచింది. కాగా, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఆమెను డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ ఘనంగా సన్మానించారు. ప్రేమలత డెయిరీకి 22,746 లీటర్ల పాలను పోసి రెండో స్థానంలో నిలిచింది. శోభారాణి, కర్ర రమాదేవి, రాజేశ్వరి, రజిత, సుజాత ఉన్నారు.

దొమ్మాటికి ఎంపీ టికెట్ దక్కాలని పూజలు

చిల్పూరు: టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్యకే వరంగల్ ఎంపీ టికెట్ దక్కాలంటూ కాంగ్రెస్ నాయకులు సోమవారం చిల్పూరు గుట్ట వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు.

‘ఇందిరకే ఎంపీ టికెట్ ఇవ్వాలి’



స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ ఎంపీ టికెట్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిరకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న కోరారు. డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ సమీపాన అంబేద్కర్ సెంటర్ వద్ద మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. వద్లూరి మౌనిక, గట్టు రమాదేవి, నారగోని పద్మ, బొత్త కవిత తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

రఘునాథపల్లి: రేషన్ డీలర్ల వద్ద అక్రమంగా పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి తరలిస్తుండగా పట్టుకున్నట్లు రఘునాథపల్లి ఎస్సై దూదిమెట్ల నరేష్ సోమవారం తెలిపారు. మధ్యాహ్నం అండర్‌పాస్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా యాదాద్రి జిల్లా ఆలేరు మండలం శవలాల్‌తండా శివారు గుండ్లగూడేనికి చెందిన గుగులోత్ సురేష్ ట్రాలీలో రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గండిరామారం రేషన్ డీలర్ లక్ష్మయ్య వద్ద 5 క్వింటాళ్లు, మచ్చుపహాడ్ డీలర్ విమలాదేవి వద్ద 5 క్వింటాళ్లు, మరియాపురం డీలరు ఇన్నమ్మ వద్ద 5 క్వింటాళ్లు, ఇతరుల వద్ద మరో 5 క్వింటాళ్లు రేషన్ బియ్యం కొనుగోలు చేసి తరలిస్తుండగా వాహనాన్ని స్వాధీనం చేసుకొని సురేష్‌తో పాటు ముగ్గురు డీలర్లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కొలిపాక సతీష్ ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రుల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసి సోమవారం నూతన ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. చింత ఎల్లయ్య, మేకల మల్లేశం, జంపాల శ్రీనివాస్, క్రాంతి, శ్రీకాంత్, ప్రసాద్ పాల్గొన్నారు.

హామీలను అమలు చేస్తున్న సీఎం

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రజల సంక్షేమార్థం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు మంత్రి అయిలుమల్లయ్య అన్నారు. సోమవారం మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి జీరో విద్యుత్ బిల్లును అందజేసి మాట్లాడారు. నూనెముంతల బాబుగౌడ్, వంగ మోహన్‌రెడ్డి, మంగళంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

జఫర్‌గఢ్: దేవాదుల వరద కాల్వ మోరాన్ని అక్రమంగా తరలిస్తున్న కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మగ్దుతండా గ్రామ శివారులో ఉన్న దేవాదుల వరద కాల్వకు సంబంధించిన మోరాన్ని ఐనవోలు మండలానికి టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మోరం అక్రమ తరలింపును అడ్డుకోవాలన్నారు. దుర్గాసింగ్, మోతిలాల్, బుచ్చన్ననాయక్ ఉన్నారు.